## కలెక్టర్‌ని కలిసిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సాబిర్ ఖాన్



**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 3, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ నియోజకవర్గం 34 డివిజన్ లో ఉన్న ప్రగతి నగర్ ఏ బ్లాక్ బి బ్లాక్ 1933 సర్వే నెంబర్ నిషేధంలో ఉన్నందున నిషేధాన్ని తొలగించేందుకు కలెక్టరేట్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ని కలిసిన తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబీర్ ఖాన్ 34 డివిజన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ ఏ బ్లాక్ బి బ్లాక్ సంబంధించి 20 వీధులు 1933 సర్వేనెంబర్‌లో ఉన్నందున స్థానికంగా ఉండే వాళ్లకు ఇల్లు కట్టుకోవాలని పెళ్లిళ్లు చేసుకోవాలన్న చదువు కోసం లోన్లు తీసుకోవాలన్న అవసరాల నిమిత్తం స్థలం బ్యాంకు లోన్లు చేసుకోవాలన్న వీలు కాదు కాబట్టి ప్రస్తుతం ప్రగతి నగర్ ప్రాంతంలో నివసిస్తున్న వారందరూ పేద మధ్యతరగతి కుటుంబాలు కాబట్టి నిషేధంలో ఉన్న 1933 సర్వే నంబర్‌ను నిషేధం నుండి తొలగించి వేయాలని కలెక్టర్‌ని విన్నవించడం జరిగినది. పై కార్యక్రమంలో రియాజ్, మూతహర్ భాయ్, అసిఫ్, అబ్దుల్లా భాయ్, నసీర్, వాజిస్, ఇసాక్, కాజా, రహమతుల్లాహ్, కరిముల్లా, మా భాష, ముక్యార్ భాయ్ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ యూనియన్ అధ్యక్షురాలిపై చర్యలు



వింజమూరు, మార్చి 3, ప్రభాతవార్త మండల కమిటీ వింజమూరు మండల సీఐటీయు కమిటీ సభ్యురాలు కమిటీ సభ్యురాలు ఏపీ ఆశా వర్కర్స్ మండల అధ్యక్షురాలు అరుణపై క్రమశిక్షణ చర్యలు కింద ఆమె ప్రాథమిక సభ్యత్వాన్ని తొలగించి చర్యలు చేపట్టినట్లు సీఐటీయు గౌరవ అధ్యక్షులు జి.కామాక్షయ్య మండల అధ్యక్షులు జి.తిరుమలయ్య, కార్యదర్శి ఎం.భాస్కర్‌రెడ్డిలు తెలిపారు. సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ సీఐటీయు యూనియన్ సభ్యురాలుగా ఉన్న అరుణ సీఐటీయు , ఆశా వర్కర్స్ యూనియన్ నిందిస్తూ బాధ్యతారహితంగా వ్యవహారిస్తున్న నేపథ్యంలో వింజమూరు మండల సీఐటీయు కమిటీ నిర్ణయం మేరకు క్రమశిక్షణలో భాగంగా అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తున్నామన్నారు.

## మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు : ఎస్సై



ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త మండల కేంద్రమైన ఉదయగిరిలో మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వద్దని ఉదయగిరి ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. మోటారు వాహన చట్టం ప్రకారం 18 సంవత్సరాలు దాటిన వ్యక్తులు కూడా లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే తల్లిదండ్రులదే బాధ్యత అన్నారు. ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. మార్చి ఒకటో తేదీ నుంచి నూతన చలానాలు వచ్చాయని అన్నారు. ఫోన్ మాట్లాడుతూ వాహనాల నడపరాదన్నారు. మలుపుల వద్ద సిగ్నల్ లైట్లు వేసి పోవాలన్నారు.

## రోడ్డు పనులను పరిశీలించిన బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం



**ఇందుకూరుపేట, మార్చి 3, ప్రభాతవార్త** బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి మైపాడులో జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించి ఆర్అండ్‌బికు వినతిపత్రం సమర్పించారు. నెల్లూరు నుండి మైపాడు వరకు రూ.48కోట్ల రూపాయలకే ఆర్అండ్‌బి రోడ్డుకు సీఆర్ఐఎఫ్ నిధులతో అభివృద్ధి చేసేందుకు 2023వ సంవత్సరం చివరలో అప్పటి ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ పనులను గుత్తేదారులకు అప్పగించారు. సంబంధిత పనులను రెండు సంవత్సరాల లోపు పూర్తి చేయాలని విధించారు. ఈ పనులు నెల్లూరు డివిజన్ పరిధిలో ఉండాల్సి ఉండగా తమ స్వార్థం కోసం గత పాలకుల సహకారంతో కోవూరు డివిజన్‌కు మార్చుకునప్పటికి పనులు ప్రారంభం కాలేదు. తదుపరి 2024జూన్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత 25 శాతం కంటే తక్కువ పనిచేసిన వాటిని రద్దు చేయాలని ఆదేశించినట్లు తెలియచున్నది. దీంతో అప్రమత్తం అయిన టెండర్ దారుడు ప్రారంభించి కొనసాగిస్తున్నారు. దీనికి అధికారులు ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, పనులు నిలుపుదల చేయాల్సిందిగా నోటీసులు జారి చేసి ఉన్నారని తెలియచున్నది. నోటీసులు జారీ చేసినప్పటికి గుత్తేదారుడు పనులు కొనసాగిస్తున్నారు. జరుగుతున్న పనులు ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షణ జరుపుట లేదు. అందువల్లన పని నాణ్యత కోల్పోయి క్వాలిటీగా వర్క్ జరగడం లేదు. కనుక మీరు వెంటనే ఈవిషయం కలుగజేసుకోవాల్సిందిగా కోరుతున్నారు. అలాగే ప్రస్తుతం వివిధ రకాల అయినటువంటి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్నందున ఈ సమయంలో అనుమతి లేని రోడ్డు పనులు జరుగుతున్నందున విద్యార్థులు తీవ్రమైన అసౌకర్యంకు గురి అవుతున్నారు. ఈ సందర్భంగా మీకు ఒక విషయంను గుర్తు చేచుచున్నాను. గత నెల 26న శివరాత్రి నాడు దాదాపు మూడు గంటల పాటు ఇక్కడ ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అధికారులు ఇటువంటి అవంతరాలు ఏర్పడకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాల్సి ఉంది. కనుక నిర్మాణంలో ఉన్న రోడ్డు పనులు అధికారికంగా నిర్వహిస్తున్నారా లేదా అనునది ధృవీకరించాల్సిందిగా బీజేపీ మండల అధ్యక్షులు కైలాసం శ్రీనివాసులురెడ్డి కోరుతున్నారు.

## ఆడపిల్లలు ఆత్మరక్షణలో మెళకువలు కలిగి ఉండాలి



**కలువాయి మార్చి 3 ప్రభాతవార్త** ఆడపిల్లలు ఆత్మరక్షణలో తమని తాము రక్షించుకునేవిధంగా మెళకువలు కలిగి ఉండాలని ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి తెలిపారు. మండలంలోని ఉయ్యాలపల్లి ఎంపియుపిఎస్ పాఠశాల నందు రూపేష్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ చిత్తూరు వారి ఆధ్వర్యంలో ఆడపిల్లలకు ఆత్మ రక్షణ కార్యక్రమానికి సోమవారం ప్రారంభించారు.ప్రస్తుతం సమాజంలో ఆడపిల్లలు తమని తాము ఏలా రక్షించుకోవాలో నేర్పించేదే సెల్ఫ్ డిపెన్స్ కార్యక్రమం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి తెలిపారు. అదే విధంగా ఈకార్యక్రమం ద్వారా శారీరక మానసిక దృఢత్వాన్ని అలవరచుకుంటారని వీటితో పాటు 18 ఏళ్ళ వయస్సు వచ్చే వరకు చదువు మాని వేయకుండా నిరంతరం ముందుకు వెళ్లాలని విద్యార్థులను ఉద్దేశించి నిర్వాహకులన్నారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి,శేషగిరి, సురేష్,రమేష్,సెల్ఫ్ డిపెన్స్ ట్రైనర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## మండుతున్న ఎండలు

**కలిగిరి, మార్చి 3, ప్రభాతవార్త;** ప్రతిసంవత్సరం ఏప్రేల్ చివరలోనో లేదా మేనెలలోనో ఎండలు అధికంగా కాయడం చూశాముగానీ ఇదేందోకానీమార్చినెల పెట్టగానే ఎండలు తమ తడాఖాఏంటో చూపిస్తున్నాయి. దీనితో ఎండులు దాటికి ఇప్పుడే ప్రజలు అల్లాడి పోతున్నారు. గత రెండురోజులుగా ఎండలు అదికంగా కాయడంతో ప్రజలు ఎండవేడికి ఇప్పనుండే భయపడి పోతున్నారు. సోమవారం ఒకేసిరి కలిగిరి మండలంలో 38డిగ్రీలు ఎండకాయడంతో రపజలు సాయంత్రం 5గంటలు వరకూ ఇళ్లనుండి బయటకు రాలేని పరిస్తితి. ఇప్పుడే ఇలా ఉంటే ఇక నాలుగునెల్లు కాలం ఈ ఎండలు ఏస్తాయిలో కాస్తాయో ఊహించుకుంటేనే గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి.

## కండలేరులో 51.522 టీయంసీల నీటిమట్టం



కండలేరుడ్యాం(రాపూరు),మార్చి3ప్రభాతవార్త మండలంలోని కండలేరు జళాశయంలో సోమవారం ఉదయానికి 51.522 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 835 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 110 క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ ద్వారా 160 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1105 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు.

## గ్రీవెన్స్‌డేకు నాలుగు అర్జీలు



**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త** సోమవారం జరిగిన గ్రీవెన్స్‌డేలో భూ సమస్యలపై తహశీల్దార్ సుభద్రకు నాలుగు వినతిపత్రాలు అందాయి. తమకు నివేశన స్థలం కావాలంటూ రెండు కుటుంబాలకు సంబంధించిన వారు, వ్యవసాయ భూమి కావాలంటూ రెండు కుటుంబాలకు సంబంధించిన వారు అర్జీలు సమర్పించుకున్నారు. అర్జీలు అందుకున్న తహశీల్దార్ పరిశీలించి న్యాయం చేస్తానని అర్జీదారులకు హామీ ఇచ్చారు.

## హౌసింగ్ లో జరుగుతున్న అవకతవకలపై , కలెక్టర్‌కు వివరించిన మిడతల రమేష్




**నెల్లూరు కలెక్టరేట్, మార్చి 3, ప్రభాతవార్త** కేంద్ర ప్రభుత్వం నెల్లూరు జిల్లాకు కేటాయించిన పిఎంఏవై గృహాలు 80 వేలకు పైగా ఉన్నాయి అని వాటి నిర్మాణాలలో 50 వేల గృహాలు అసంపూర్ణంగా ఉన్నాయి. తలుపులు ద్వారం బందనాలు పెట్టకుండానే కొంతమంది అధికారులు ఫైనల్ బిల్లులు చేసి అవినీతికి పాల్పడ్డారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవినీతిపై విజిలెన్స్ విచారణకు ఆదేశించిన భౌతిక విచారణ మాత్రమే చేసి 110 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని విజిలెన్స్ నివేదిక సిద్ధం చేసింది. వాస్తవానికి గృహానికి వాడిన స్టీలు సిమెంట్ ఫౌండేషన్ జోలికి వెళ్లకుండా విచారణ జరిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసేందుకు కాంట్రాక్టర్లకు (పెద్ద మేస్త్రుల)కు ఎంత స్టీలు ఎంత సిమెంట్ ఇచ్చారు అనే నివేదిక సమర్పించమని జిల్లా అధికారులను కోరారు. పలు జిల్లాలలో అధికారులు నివేదికల సమర్పించి నిధులు విడుదలు చేయించుకున్నారు. నెల్లూరు జిల్లాలో మాత్రం ప్రభుత్వానికి నివేదికలు పంపకుండా ఏమీ పట్టనట్లు అధికారులు వ్యవహరిస్తుండటంతో నెల్లూరు జిల్లాకు నిధులు విడుదల కావడం లేదు. ఈ నెలాకరుకు పి ఎం ఏ వై కేంద్ర ప్రభుత్వ గ్రాంట్‌కు కాల పరిమితి ముగుస్తుంది. సంపూర్ణ నివేదికలు ఎండి కార్యాలయం సమర్పిస్తే జిల్లాలో అవినీతి పూర్తిగా బయట పడుతుందని అధికారులు పేదల ఇళ్లను నిర్లక్ష్యం చేశారు. హౌసింగ్ కాలనీలలో అసాంఘిక శక్తులు మద్యం సేవించడం వ్యభిచారం గంజాయి లాంటి మత్తు పదార్థాలు సేవించడం కు నిలయాలుగా మారాయని బిజెపి నేతలు ధ్వజమెత్తరు.హౌసింగ్ అధికారులు అవినీతి కేంద్ర నిధుల దుర్వినియోగం పట్ల బీజేపీ నేతలు నిరసన తెలిపి అనంతరం జిల్లా కలెక్టర్ కు హౌసింగ్ లో జరుగుతున్న అవకతవకలపై వివరించారు ఈ కార్యక్రమంలో పొట్లూరు శ్రీనివాసులు .ప్రసాదు. రఘురామయ్య. పద్మ. సుజనా .నాగేంద్ర సింగ్. ఓజిలి సుధాకర్ నారాయణ యాదవ్ సుబ్బయ్య యాదవ్ కల్లు భాస్కర్ ముజీబ్ వెంకటేష్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అవినీతి అభండాలు వేస్తే చట్టపరమైన చర్యలు తప్పవు : సందిరెడ్డి



**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌పై అవినీతి అభండాలువేస్తూ అసత్య ఆరోపణలు చేస్తూ ఉన్న ఎవరైనా సరే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలకు వెనకాడేది లేదని లీగల్ సెల్ అధ్యక్షులు సందిరెడ్డి రామారావు అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో ఉన్న నాయకులైనప్పటికి వైసీపీ భావజాలాన్ని విడనాడాలని హితవు పలికారు. ఇతర దేశాల్లో విలాసవంతమైన జీవితం ఉన్నప్పటికి తాను పుట్టిన ప్రాంతంపై మమకారంతో అభివృద్ధి చేసి చూపించాలన్న ఉద్దేశంతో అడుగులు ముందుకు వేస్తున్న కాకర్ల సురేష్ ద్వారా ఉదయగిరి నియోజకవర్గ అభివృద్ధి పూర్తి స్థాయిలో చేయించుకోవాలి కానీ అసత్య ఆరోపణలు చేస్తూ ఆయనను మనస్తాపానికిగురి చేస్తూ పార్టీకి పార్టీ క్యాడర్‌కే చెడ్డ పేరు తీసుకురావడం సమంజసం కాదన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో నిరుద్యోగం మంచినీటి కొరత వైద్యం అన్ని సమస్యలు ఉన్నాయని ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ అభివృది చెందిన ప్రాంతాల సరసన ఉదయగిరి ప్రాంతాన్ని నిలబెట్టే క్రమంలో కృషి చేస్తున్న శాసనసభ్యులు కాకర్ల సురేష్‌కు నియోజకవర్గ ప్రజలు మద్దతుగా ఉన్నారని ఇలాంటి అబండాలు వేసే ముందు నియోజకవర్గ అభివృద్ధి గురించి ఒకసారి ఆలోచించాలని ఆయన హితవు పలికారు.

## జ్ఞానజ్యోతి కార్యక్రమ రవాణా భత్యమును అంగన్‌వాడీలకు అందజేసిన ఎంఈఓ



**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదగియిర మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు స్తానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నందు జరిగిన ఆరు రోజుల జ్ఞాన జ్యోతి కార్యక్రమం రవాణా భత్యమును రోజుకు 50 రూపాయలు వంతున ఆరు రోజులకు గాను అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.300లు వంతున అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్ తేజశ్విని పాల్గొన్నారు.

## జగనన్న లేఔట్ పనులు పునః ప్రారంభం



**సంగం మార్చి 3 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామ పంచాయితీ నందు ఆగి ఉన్న జగనన్న లేఔట్ పనులను మరలా తిరిగి ప్రారంభించుటకు లేవుట్‌కి సంబందించిన కాంట్రాక్టర్ శ్రీనివాసు లు ,సైటు ఇన్‌చార్జి చిట్టిబాబు, పంచాయితీ కార్యదర్శి ఉదయ్‌కుమార్ మరియు లబ్దిదారులతో గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. భాగంగా ఆనం ప్రసాద్‌రెడ్డి వారితో మాట్లాడుతు ఇళ్ల కట్టుబడులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు తెలపడం జరిగింది. ఇందుకు లబ్దిదారులు సహకారం ఉండాలని వారు కోరారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి



**చేజర్ల మార్చి 3 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని రైతులందరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని తహసిల్దారు బి.మురళీ తెలియజేశారు. ఈ సందర్భంగా చేజర్లలలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలలో ఏర్పాట్లను వివరాలను అడిగి తెలుసుకు న్నా రు.అనంతరం తహసిల్దారు మాట్లాడుతు రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అమ్ముకోవాలని తెలిపారు. దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకోవద్దని తెలియజేశారు.ఈకార్యక్రమంలో ఎంపిపి తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రావి లక్ష్మీనరసారెడ్డి, సాగునీటి సంఘం అద్యక్షులు ఉడతా హాజరత్తయ్య, వ్యవసాయాధికారి వి.శశిదర్, వ్యవసాయ,సహకార సిబ్బంది పాల్గొన్నారు.

## వన్యప్రాణులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత



**రాపూరు,మార్చి3ప్రభాతవార్త** అడవులలోని వన్యప్రాణులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి భాధ్యత అని రాపూరు అటవీ రేంజ్ అధికారి రవీంద్ర బాబు తెలిపారు. సోమవారం జాతియ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా మద్దెలమడుగులోని పారెస్ట్ కార్యలయం నుండి రాపూరు వరకు అటవీ ఉద్యోగులు,బేస్ క్యాంపు సిబ్బందితో బైక్ ర్యాలీ నిర్వహించి,బస్టాండ్ కూడలిలో మానవహారం నిర్వహించారు. రేంజ్ అధికారి రవీంధ్ర బాబు మాట్లాడుతూ వన్యప్రాణులను వేటాడం,వధించడం నేరమన్నారు. ఇలా చేస్తే జైళు శిక్ష తప్పదని ఆయన హచ్చరించారు. వన్యప్రాణుల సంరక్షణకు అనేక చట్టాలు వున్నాయని,వాటిని ఎవ్వరూ ఉల్లంఘించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోనుపల్లి,దాచూరు రేంజ్ డిప్యూటీ రేంజ్ అధికారులు వై.మస్తాన్,ఎస్‌కె. ఖాజా రసూల్,పారెస్ట సెక్షన్ అఫీసర్ చంద్రశేఖర్, పలువురు అటవీ సిబ్బంది వున్నారు

## ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటిఫడావో..బేటి బచావో ర్యాలీ



**రాపూరు,మార్చి3ప్రభాతవార్త** మహిళా దినోత్సవ వారోత్సవాలలో బాగంగా సోమవారం రాపూరులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటిఫడావో..బేటి బచావో ర్యాలీ నిర్వహించారు. రాపూరు హరిజన వాడ అంగన్‌వాడీ కేంద్రం పరిదిలో సిడిపిఓ సునంధ ఆదేశాల మేరకు సూపర్‌వైజర్ రాధిక ఆధ్వర్యంలో ఈకార్యక్రమం నిర్వహించారు. ఈర్యాలీలో సూపర్‌వైజర్ రాధిక భ్రువణ హత్యల గురించి వివరించారు. ఆడబిడ్డలను రక్షించాలని,ఆడబిడ్డలను చదివించాలని,వారికి 18 సంవత్సరాలు నిండేంత వరకు వివాహం చేయరాదని ,వారి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్న విషయాలను వివారంచారు. అత్యవసరమైన సమయాలలో అవసరమైన హెల్ప్ లైన్ నెం.1098 కి పోన్ చేయాలని ఛైల్డ్ హెల్ప్ లైన్ నెం.181, జాతియ అత్యవసర హెల్ప్‌లైన్ నెం.112,సైబర్ నెరాల హెల్ప్ లైన్ నెం.1930,ఎల్పీజీ గ్యాస్ లీక్ హెల్ప్ లైన్ నెం.1073 గూర్చి ప్రతి ఒక్కరు తెలుసుకోని వాటి ద్వారా ప్రమాద సమయంలో రక్షణ పోందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, షాబీరా, ఆసిఫా, మెహతాజ్, శ్రీదేవి, రాజమ్మ, ఉమా తదితరులున్నారు.

## విద్యార్థులకు కోన మాజీ ఛైర్మన్ సి.టి.ఆర్ పరిక్షా సామాగ్రీ పంపిణీ



**రాపూరు,మార్చి3ప్రభాతవార్త** పదవ తరగతి పరిక్షలు వ్రాసే విద్యార్థులకు పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి సోమవారం పరిక్షా సామాగ్రిని పంపిణీ చేశారు.రాపూరులోని జెమ్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 30 మంది విద్యార్థులకు ఆయన వారి పరిక్షలకు అవసరమైన ఫ్యాడ్డులు,పెన్నులు,పెన్సిల్లు,స్కెలు, తదితర సామాగ్రిని అందజేశారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి మంచి పలితాలను సాధించాలనీ కోరారు. తమ పాఠశాలలోని విద్యార్థులకు పరిక్షా సామాగ్రిని పంపిణీ చేసిన చెన్ను తిరిపాల్ రెడ్డికి పాఠశాల కరస్పాండెంట్ బులగాకుల మునీంద్రా రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## టిబి ముక్త పంచాయితీగా వేపినాపి



**వేపినాపి(రాపూరు),మార్చి3ప్రభాతవార్త** టిబి ముక్తపంచాయితీగా రాపూరు మండలంలోని వేపినాపి పంచాయితీని ప్రభుత్వం ఎన్నిక చేసినట్లు పిహెచ్ వైద్యాధికారిణి డాక్టర్ ప్రమీలా రాజకుమారి సోమవారం తెలిపారు. ఈ ఎంపిక కింద 1000 మందిలో 30 శాతం మందికి టిబి పరిక్షలను నిర్వహించి వుండాలని , ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చేసులకు చికిత్స అందించి వుండాలని, యూనిర్సల్ డ్రగ్ సస్టేబుల్ టెస్ట్ యూ.డి.ఎస్.టి జరిగి వుండాలని,డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ కింద నగదు బదిలీ జరిగి వుండాలని,2023 టిబీ కేస్‌కి ఔట్కము ఇచ్చి వుండాలని తెలిపారు. ఈ మేరకు గ్రామ పంచాయితీ సచిఆలయంలో సిబ్బంది నరసింహులు,శ్రీనివాసుల రెడ్డి, నజీమున్సీసా,హసీనా, సచివాలయం అడ్మిన్ ఎస్.కృష్ణ, అశాలతో ఆమె సమావేశం నిర్వహించారు.

## ప్రపంచ వన్యప్రాణుల దినోత్సవం సందర్భంగా గడ్డం వారిపల్లి పాఠశాల నందు నిర్వహించారు

**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని గడ్డంవారిపల్లి పాఠశాల నందు సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడ్డంవారిపల్లి నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.మాలకొండయ్య ఆధ్వర్యంలో ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ సీహెచ్‌సీ వెంకటయ్య పి.భానుతేజ ఫారెస్టు బీట్ ఆఫీసర్ బి.వెంకటేశ్వర్లు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఆధ్వర్యంలో పాఠశాలలో ప్రపంచ వన్యప్రాణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఫారెస్టు అధికారులు మాట్లాడుతూ అంతరించిపోతున్న అడవి జాతుల సంరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించేందుకు ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారని, ప్రపంచ అడవి జంతుజాలం, వృక్షజాలం, గురించి వేడుకలు జరుపుకునేందుకు అవగాహన కల్పించారు. 2013 డిసెంబర్ 20న జరిగిన ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ దాని 68వ సెక్షన్ యుఎన్ 68/205 తీర్మాణంలో మార్చి 3న ప్రపంచ వన్య ప్రాణుల దినోత్సవం అని ప్రకటించిందని, మన దేశంలో 1972 లో వన్నె ప్రాణుల సంరక్షణ చట్ట చేయబడిందని, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గన్నేపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ షేక్ జాబీన తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ నిధుల చెక్కును అందజేత



**ఉదయగిరి, మార్చి 3, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖాధికారి-2 తోట శ్రీనివాసులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి ప్రధానోపాధ్యాయులు వి.బాలకేశవులుకి స్కూల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంప్రూవ్‌మెంట్ పనుల నిమిత్తం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కుర్రపల్లి మెయిన్ పాఠశాల నుండి మిగులు నిధులను టీఈఓ ద్వారా లక్ష రూపాయల చెక్కును అందజేశారు.

## నేషనల్‌స్థాయి పోటీలలో రెండవస్థానం సాధించిన కొత్తసత్రం విద్యార్థినిలు

**కావలిరూరల్, మార్చి 3 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రం నల్లగొండలో 1, 2 తేదీలలో జరిగిన సబ్‌జూనియర్ బాలికల టార్గెట్‌బాల్ నేషనల్ స్థాయిపోటీలలో కావలి రూరల్ మండలం కొత్తసత్రం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు శాలిని, సరిత, శ్రీలేఖలు రెండవస్థానం సాధించి అందరిప్రశంశలు పొందడం జరిగింది. సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసరావు, ఫిజికల్‌డైరక్టర్ మురళి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థినులను అభినందించడం జరిగింది.



## చెత్తనుండి సంపద తయారీపై శిక్షణ

కావలిరూరల్, మార్చి3 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం మన్నంగిదిన్నె గ్రామపంచాయితిలోని చెత్త నుండి సంపద తయారీకేంద్రంనందు సోమవారం వలేటివారి పాలెం మండలం పంచాయితీకార్యదర్శులకు, హరితరాయబారులకు చెత్తనుండి సంపద తయారీకి సంబంధించిన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కావలి మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి సిహెచ్ శ్రీదేవి పాల్గొని తగిన సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. గ్రామాలలో ప్రతిఇంటినుండి చెత్తను ఏవిధంగా సేకరించాలి, సేకరించిన చెత్తను, చెత్తనుండి సంపద తయారీకేంద్రాలలో ఏ విధంగా వేరుచేసి దానిని కంపోస్ట్ ఎరువులుగా మార్చి దానిని అమ్మడంద్వారా గ్రామపంచాయితీలకు అదనపు వనరులను ఏ విధంగా సమకూర్చుకోవచ్చు అనే దానిగురించి తెలియచేయడం జరిగింది. వలేటివారిపాలెం ఎంపిడిఓ నరేంద్రదేవ్, కావలి మండల విస్తరణాధికారి షేక్.అబ్దుల్‌సమద్, విస్తరణాధికారి, పంచాయితి కార్యదర్శులు, హరితరాయబారులు, మన్నంగిదిన్నె పంచాయితి సెక్రటరి గీత, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



## 6వతేది అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌లకు శిక్షణ

**కావలిరూరల్, మార్చి3 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థవారి ఆధ్వర్యంలో విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పి.జి సెంటర్‌నందు ఈ నెల 6వతేది నుండి ఎటువంటి ప్రవేశరుసుము లేకుండా అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్‌లకు ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందని స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు, ఉద్యోగ అవకాశాలుకూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణాకాలపరిమితి 3 నెలలు ఉంటుందని తెలియచేశారు. ఈ శిక్షణాకార్యక్రమంలో చేరబోవు విద్యార్థులకు కనీస వయసు 18 సంవత్సరాలు గరిష్ట వయసు 35 సంవత్సరాలలోపు ఉండాలని తెలియచేశారు. వీరి యొక్క విద్యార్హతలు 10క్లాస్, ఇంటర్మీడియట్, డిగ్రీ, కనీస విద్యార్హత 10క్లాస్ తప్పనిసరిగా పాస్‌అయి ఉండాలని తెలియచేశారు. ఈ శిక్షణకు రిజిస్ట్రేషన్ చేసుకునేవారు మరిన్ని వివరములకు స్కిల్‌హబ్ కోఆర్డినేటర్ సెల్ నెంబరు 6301543185ను సంప్రదించాలని కోరారు.

## కిశోరి బాలికలతో కొవ్వొత్తుల ర్యాలీ

**దగదర్తి, మార్చి 3, ప్రభాతవార్త** భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా దగదర్తిలో కిశోరి బాలికలతో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్స్ వాణి, సౌజన్య పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలు చేయడం వలన జరిగే అనర్థాలు, మహిళా చట్టాల గురించి వివరించారు. బాలికా విద్య గురించి తెలియజేశారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ ఎం.లక్ష్మీ ప్రసూన, యు.నాగమ్మ, పి.హేమలత, కిశోరి బాలికలు పాల్గొన్నారు.



## కరెంటు కోత

**నెల్లూరు, మార్చి 3, ప్రభాతవార్త-వైద్యం** నగర నియోజకవర్గం పరిధిలో ని 33/11 కేవీ వెంకటేశ్వరపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ వెంకటేశ్వరపురం ఫీడర్స్‌లో మరమ్మత్తుల కారణంగా వెంకటేశ్వరపురం పరిసర ప్రాంతాలలో మంగళవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, విద్యుత్ శాఖ నెల్లూరు టౌన్ డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎం.శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

## స్వచ్ఛ గ్రామాలుగా తయారు కావాలి

కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలు స్వచ్ఛ గ్రామాలుగా తయారు కావాలని జిల్లా డివిజనల్ పంచాయతీ అధికారి డాక్టర్ పి.రమణయ్యఅన్నారు. కోవూరు మండలం ఇనమడుగు పంచాయతీలోని చెత్తనుంచి సంపద కేంద్రంలో సోమవారం పంచాయతీ కార్యదర్శులకు, గ్రీన్ అంబాసిడర్లకు, షెడ్ మిత్రలకు, క్లాప్ మిత్రలకు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజూ ఇంటింటికీ వెళ్లి తడి చెత్త, పొడి చెత్త రూప పంలో చెత్తను సేకరించాలన్నారు. అనంతరం ఈ చెత్తను తీసుకువచ్చి తడి చెత్తను ఎరువుల తయారీకి ఉప యోగంచా లన్నారు. ప్రధానంగా పంచాయతీ పాలకవర్గాలు తమ పంచాయతీల ఆదాయాన్ని మరింత పెంపుదల చేసేందుకు నూతన మార్గాలపై దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, ఈవోపీఆర్డీ శ్రీనివాసులు, మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.



## 117 జీవోపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలి

**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సోమ వారం పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంఈవో రహీమ్ మా ట్లాడుతూ 117 జీవోపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని దానికి సంబంధించి ఎస్ఎంసీ కమిటీలకు అవగాహన కల్పిం చేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం ఒక పాఠశాలలో చదువుతూ వేరే పాఠశాలకు టీసీ తీసుకువెళ్లే విద్యార్థి పూర్తి వివరాలను డ్రాప్ బాక్స్‌లో వేసేలా సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా కాంప్లెక్స్ స్థాయి సమావేశాలను పారదర్శకంగా నిర్వహించేలా చూడాలన్నారు. ఈ సమీక్షలో ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.



## పాడి రైతులు సహకరించాలి

కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త : కోవూరు పశు సంవర్ధక శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, విడవలూరు మండలాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని, దీనికి ఆయా మండలాల్లో ఉన్న పాడి రైతులు పూర్తిస్థాయిలో సహకరించాలని పశుసంవర్ధక శాఖఅసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. ఈ మేరకు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నాలుగు నెలలు వయస్సుపై ఉన్న పశువులకు ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, దీనిని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోవూరు ప్రాంతంలో సోమవారం ఈ టీకాలను గ్రామ పశు సహాయకులు , లైవ్ స్టాక్ అసిస్టెంట్ సజ్జాద్, చేపట్టారు.



## చెత్త నుంచి సంపదతో పంచాయతీ ఆదాయం ఘననీయంగా

**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో పయనింజేసేందుకు చెత్త నుంచి సంపద కేం ద్రాలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచా యతీలో ఉన్న చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులకు, గ్రీన్ అంబాసిడకర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన చెత్త నుంచి సంపద ఎలా తయారు చేస్తారో శిక్షణా కార్యక్రమంలో ఉదా హరణ పూర్వకంగా వివరించారు. ముందుగా ఈ తొట్టెలో టెకాయ మట్టలు కానీ, కొబ్బరి బొండాలు కానీ వేసి దానిపైన గడ్డి, దానిపైన పశువుల పేడ, వేసి అనంతరం చెత్తను దాంతో నింపి వేయాలన్నారు. వాన పాములను వదిలిన ఒక వారం రోజుల తర్వాత బలవర్ధకమైన ఎరువు తయారవుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో ఇనమడుగు గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, క్లాప్ మిత్రలు, షెడ్‌మిత్రలు ఉన్నారు.



## కొత్త పనులు గుర్తించాలి

కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న పనులను పారదర్శకంగా గుర్తించేలా డ్వామా సిబ్బంది చొరవ తీసుకో వాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆయన ఉపాధి హామీ పథకం సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి దగ్గర ఎరువుల గుంతలను ఈ పథకం కింద ఏర్పాటు చేసేలా దృష్టి పెట్టాలన్నారు. దీనికి సంబంధించి ఆ ఇంటి యజమానితో మాట్లాడి వారి అనుమతి కూడా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గృహ నిర్మాణ శాఖకు సంబంధించి 90 రోజుల పనిదినాల రికార్డులను పారదర్శకంగా పూర్తి చేసేలా చూడాలన్నారు. ఈ పథకం కింద పనిచేసేందుకు కూలీల సంఖ్యను మరింత పెంచేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో ఏపీవో డి. మధు, టెక్నికల్ అసిస్టెంట్ సాధిక్, డ్వామా ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.



## బాల్యవివాహాలు అరికట్టండి ;సిడిపిఓ పద్మజాకుమారి

**కలిగిరి,మార్చి 3, ప్రభాతవార్త;** పెళ్లీడుకు రాకుండానే యువతులకు తల్లిండ్రులుకానీ, ఇతరులు ఎవరైనా వివాహం జరిపించి నట్లైతే అధి చట్టరీత్యా నేరమనిఐసిడియస్ వింజమూరు ప్రాజెక్టు అధికారిణి సిహెచ్ పద్మ జాకుమారి తెలిపారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో బాగంగా 1 నుండి8 వరకు ఈకా ర్యక్రమాలు నిర్వ హిస్తున్నారు. సోమవారం జరిగిన అంతర్జా తీయ మహిళా దినోత్సవంలో బాగంగా కలిగిరి జడ్పీహైస్కూల్లో విద్యార్దినిలు ,మహిళలుతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ మాట్లాడుతూ బాల్యవివాహాలు చాలావరకు సమాజంలో తగ్గినాయన్నారు. గతంలో పోల్చుకుం టేఎ క్కడోతప్ప ఇప్పుడు బాల్యవివాహాలు పెద్దగా జరగడంలేదన్నారు. అయినా ఇలాంటివి రూపు మాపాలన్నారు. మహిళల్లో చదువుకున్న యువతుల్లో చైతన్యంరావాలన్నారు. గతంలో పోల్చుకుంటే ఇప్పుడు సమాజంలో మహిళ పాత్ర ప్రదానమైందన్నారు. చా లామంది మహిళల్లో చైతన్యం చూడగలుగుతున్నామన్నారు.మీచుట్టూ జరుగుతున్న అన్యాయాలతోపాటు బాల్యవివాహాలుఎక్కడ జరిగినా వెంటనే తమకుగానీ, సంబందిత పోలీ సులకు గానీ, దగ్గరలోని అంగన్వాడీ కేంద్రాలలోగానీ సమాచారమివ్వాలన్నారు.అనంతరం చైల్డ్ మ్యారేజ్, పర్సనల్ హైజీన్స్‌గురించి విధ్యా ర్దులకు తెలియ జేశారు.అనంతరం బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. సిహెచ్ఓ సాయి లక్ష్మి, కలిగిరి జడ్పీ హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు భీమేశ్వ రరావు, సుగుణమ్మ, సూపర్ వైజర్‌హైమావతి, అంగన్‌వాడీ టీచర్లుషేక్ షర్మిల,శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.



## మా భూములను తీసుకోవద్దు... ఆనెమడుగు రైతుల ఆవేదన

**కావలిరూరల్, మార్చి 3 ప్రభాతవార్త** మా భూములను బిపిసిఎల్ కంపెని, సోలార్ కంపెనీలకు ఇచ్చేదానికి మా భూమలను తీసుకుం టామని దినపత్రికలలో ప్రకటన చేసి యున్నందున ఇది మా బ్రతుకుదెరువులను దెబ్బతీస్తుందని, మా భూములను తీసుకోవద్దని కావలి రూరల్ మండలం ఆనెమడుగు రైతులు, వ్యవసాయకార్మికులు సోమవారం ఆర్డీఓ వంశీకృష్ణను కలిసి వినతిపత్రాన్ని అందచేసి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలకు తెలియచేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కార్మికసంఘం నెల్లూరుజిల్లా ఉపాద్యక్షులు టి.మాల్యాద్రి మాట్లాడారు. ఆనెమడుగు గ్రామంలో అంతా పేదరైతులని రైతుల భూములను తీసుకోవాలని పలు పత్రికల్లో ప్రకటనలు చేసిఉన్నారన్నారు. వారిభూములమీద ఆధారపడి తరతరాలు జీవిస్తున్నారని తెలియచేశారు. వారి భూములను ఫ్యాక్టరీలకు ఇచ్చినతర్వాత వారికి జీవనోపాధి ఉండదని తెలియచేశారు. ప్రభుత్వంవారు వారి భూములను తీసుకుని వారి బ్రతుకుదెరువులను దెబ్బతీయవద్దని తెలియచేశారు. వారి భూములు తీసుకునే ఆలోచనను విరమించుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కార్మికసంఘం కావలి మండల కార్యదర్శి ఎం.రాధాకృష్ణయ్య, ఆనెమడుగు రైతులు కోనంకి రవీంద్ర, గుడిపల్లి వెంకటరావు, చిలకా చెంచయ్య, ఎం.వీరయ్య, కె.శ్రీనివాసులురెడ్డి, ఆనెమడుగు రైతులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం ద్వారా రిటైడ్ పెన్షన్ తీసుకుంటున్న వారికి తెల్ల రేషన్‌కార్డు రద్దు చేయాలి

**సీతారామపురం మార్చి 3 ప్రభాతవార్త** పదవివిరమణ పెన్షన్లు తీసుకుంటు తెల్లరేషన్ కార్డులు కలిగి వున్న వారిపై చర్యలు తీసుకొని వారి రేషన్ కార్డును రద్దు చేయాలని ప్రగతి డవలప్‌మెంట్ సొసైటీ డైరక్టర్ బోగ్గవరపు రత్నం అన్నారు. సీతారామపురం మండలం తహసిల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో తహసిల్దారుకు వినతి పత్రం అందించారు.ఈ సందర్బంగా ఆయన మాటాడుతు అయ్యవారిపల్లి గ్రామ పంచాయితీలోని ఎస్‌సి కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా పదవి విరమణ చేసి ప్రబుత్వం నుండి 30 నుండి 50 వేల వరకు పెన్షన్లు తీసుకుంటు తెల్లరేషన్‌కార్డు కలిగిన వారు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారని అన్నారు. ఇటువంటి వారికి తెల్ల రేషన్‌కార్డు ఉండడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలు నిరుపేదలైన నిజమైన లబ్దిదారులకు అందడం లేదని తెలిపారు. అధికారులు స్పందించి గ్రామంలో సమగ్రమైన విచారణ జరిపి అలాంటి తెల్ల రేషన్‌కార్డు ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని వారి రేషన్‌కార్డులను రద్దు చేయాలని కోరారు. అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్‌కార్డు అందించాలని కోరారు.



## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**వింజమూరు, మార్చి 3, ప్రభాతవార్త** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.సుజాత పేర్కొన్నారు. సోమవారం వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ఎస్టీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినత్సోవం వారోత్సవాల్లో భాగంగా బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల బాలికల విద్య ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందన్నారు. ఈ వయసులో తను శరీరం సాంసారిక జీవనంపై ప్రభావం చూపుతుందని ఆమె తెలిపారు. చిన్న వయసులోనే బిడ్డలకు జన్మనివ్వడంతో తన ఆరోగ్యం తట్టుకోలేని పరిస్థితిలోకి వెళ్తుందన్నారు. బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మహిళా అధ్యక్షురాలు నూతలపాడు జయలక్ష్మీ, సచివాలయ సిబ్బంది అశ్వని, రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు దీక్ష, శారద,ప్రవీణ, గ్రామస్తులు పాల్గొన్నారు.




## పేదల అభ్యునతి కోసం ఏర్పడిన పార్టీ జనసేన

**నెల్లూరు,మార్చి3 ప్రభాతవార్త-విద్య** పేదల ప్రజల అభ్యునతి, సంక్షేమం కోసం ఏర్పడిన పార్టీ తమదని జనసేన పార్టీ కోర్ కమిటీ సభ్యులు నూనె మల్లిఖార్జున యాదవ్ పేర్కొన్నారు. సోమవారం నగరంలోని స్దానిక గోమతి నగర్‌లోని ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 14న తూర్పుగోదావరి జిల్లా పిఠాపురంలో తమ పార్టీ ఆవిర్భావ దినత్సోవ వేడుకలను అతిరధ మహారధుల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించనున్నామన్నారు. జరిగిన ఎన్నికల్లో నూటికి నూరుశాతం విజయశాతంతో తమపార్టీ పోటీ చేసిన అన్నీ ప్రాంతాల్లో విజయం సాధించి విజయ దంకా మెగించిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రజల నమ్మకాన్ని సంపాదించిందన్నారు. ఏజన్సీ ప్రాంతాల్లో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకునేందుకు కాలి నడకన ఆయా ప్రాంతాలకు చేరకుని అధికారులను పరుగులు పెట్టించిన ఘనత తమ అధినేత పవన్‌కళ్యాణ్‌కు దక్కుతుందన్నారు.జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు నెల్లూరు పార్లమెంట్‌అధ్యక్షునిగా రాష్ట్ర టిడ్కోచైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్‌ను నియమించటం సంతోషంగా ఉందన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నఈ వేడుకల్లో జిల్లానేతలు అందరూ పాల్గోని విజయవంతం చేయ్యాలన్నారు.అనంతరం ఆవిర్భావ దినోత్సవ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునుకుల కిషోర్, సుందరరామిరెడ్డి,వై.రవి, కృష్ణారెడ్డి, జమీర్ తదితరులు పాల్గొన్నారు.



## త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

**దగదర్తి, మార్చి 3, ప్రభాతవార్త** పాల్గుణ మాసంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం పాల్గుణ మాసం ప్రా రంభ సందర్భంగా యోగి ప్రబోధానంద యోగ పీఠం స్థాపించిన శ్రీ శ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వర స్వామివారు రచించినటువంటి 100 ఆధ్యాత్మిక రచనలను త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దగదర్తి మండలంలోని తురిమెర్ల, రెడ్డిపాలెం, చెన్నూరు, చెన్నూరు కట్టుబడిపాలెం, మునులపూడి గ్రామాల్లో ఇంటింటా పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రచారం చేయడం జరిగింది. పాల్గుణ మాసం హోలి పౌర్ణమి పండుగ సందర్భంగా మన పండుగలపై అవగాహన కల్పించి పండుగ అంటే పండు వలె మార్చడం అనగా జ్ఞానంలో తలకాయను పండించుకోవడం, పండితుడిగా జ్ఞానిగా మారడం అని ప్రతి పండుగ రోజు ప్రపంచ పనులు వదిలి దేవుని జ్ఞానం తెలుసుకోవాలని సర్వ మానవాళికి సమన్వయ జ్ఞానాన్ని అందించిన త్రైత సిద్ధాంత భగవద్గీతను చదవాలని ప్రచారం నిర్వహించడం జరిగింది.



**పాల్గుణ మాసం విశిష్టతః** సృష్టి ఆదిలోనే ఆకాశవాణిగా ఆదిత్యుని కి బోధ చేయబడిన అదే గీతా సారమునే, తిరిగి ద్వాపరమున భగవానుడైన శ్రీ కృష్ణుడు భక్తుడైన అర్జునునికి గీతోపదేశం చేయుచూ జీవుణ్ణి అజ్ఞానంలో బంధించునవైన గుణత్రయములను మాయగా పోల్చి, మిత్రారిషడ్వర్గాలను పూర్తిగా నియంత్రించుకోమని నిస్త్రైగుణ్యుడవు కమ్మని హితవు పలికాడు. అలా భగవానుని గీతోపదేశమును పొంది సంపూర్ణ గుణ హరుడైన భక్తుడే ఆ ఫల్గుణుడు అందుకే అర్జునుని గుర్తుకొరకు ఫల్గుణా అంటాము. పండుగా మారడం అంటే గుణముల ధ్యాస పూర్తిగా వదిలిన వాడు అని అర్థం కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం-ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డి.సురమౌలి లీలావతి మోహన్‌కృష్ణ, కేవీ రత్నం, వెంకటేశ్వర్లు, అన్నపూర్ణ, సునీల్, ప్రదర్శనమ్మ, రాజేంద్రప్రసాద్, నారాయణమ్మ, నిగమశ్రీ, రామయ్య, ప్రదీప్, పద్మావతి, మౌళి, శ్రీదేవి, అవినాష్, సుందర రాజా, త్రైతేష్, విజయమ్మ, డివి ప్రసాద్, పి.ప్రదీప్, శ్రావణి, మీనా, నరసింహ ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## ఈ పంట, ఈకేవైసీ తప్పనిసరి

**కోవూరు, మార్చి 3 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మదలచిన రైతులు తప్పనిసరిగా ఈకేవైసీ, ఈ పంట నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారిణి పి. సత్యవాణి అన్నారు. కోవూరు మండలం పాటూరు ధాన్యం కొనుగోలు కేంద్రంలో సోమవారం ఆ ప్రాంత రైతులతో ఆమె ప్రత్యేకంగా చర్చించారు. ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ ధా న్యాన్ని ఆరబెట్టి తేమశాతం 15గా ఉండేలా రైతులు చూడాలన్నారు. ముఖ్యంగా ధాన్యం కొనుగోలు కేంద్రా నికి ధాన్యం తీసుకోచ్చ ముందే గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి షెడ్యూల్ వేయించుకోవాలన్నారు. దీనిపై రైతులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నర్సోజీ, డి సుజాత, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, పడుగుపాడు సహకార సొసైటీ సీఈవో గోవర్ధన్‌రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, చాద్విక, రైతులు ఉన్నారు.



**- ధాన్యం రాసులను పరిశీలన** పాటూరు గ్రామ పంచాయతీలోని పలు పొలాల్లో ధాన్యం కోసిన రైతులతో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర రైతులకు రావాలనే ఈ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రైతులు ఆమెకు పలు విషయాలను తెలియజేశారు.

## 4వ తేది మెగాజాబ్‌మేళా

**కావలిరూరల్, మార్చి 3 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ స్కిల్‌డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మరియు ఎంప్లాయిమెంట్ ఆఫీస్ మరియు సిడాప్ సంయుక్తంగా ఈ నెల 4వ తేదీ మంగళవారం విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పి.జి సెంటర్‌నందు ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటలవరకు జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎపియస్‌యస్‌డిసి జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ ఖయ్యూమ్, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వినయ్‌కుమార్, విక్రమసింహపురి యూనివర్సిటి కావలి పి.జిసెంటర్ ప్రిన్సిపాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ జాబ్‌మేళానందు మెడ్‌ప్లస్, రిలయన్స్ రిటైల్‌లిమిటెడ్, కాల్‌మన్‌సర్వీసెస్ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు కల్పించెదరని తెలియచేశారు. కావున నిరుద్యోగ యువత అందరూ ఈ జాబ్‌మేళాలో పాల్గొని ఈ సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలని తెలియచేశారు. జిల్లాలో ఉన్న ఎస్ఎస్‌సి, ఇంటర్మీడియట్, ఎనీడిగ్రీ, ఐటిఐ, డిప్లొమా, బి.టెక్ చదివిన నిరుద్యోగ యువత అందరూ ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొన్న యువతీయువకులు ఆధార్‌కార్డ్ జెరాక్స్, బయోడేటా-రెస్యూమ్ తమవెంట తీసుకురావాలని తెలియచేశారు. మరిన్ని వివరములకు సెల్‌నెంబర్లు 6301543185, 7286822789ను సంప్రదించాలని కోరారు.

## సింగిల్‌యూస్ ప్లాస్టిక్ నిషేధంపై వ్యాపారస్తులకు నోటీసులు



**కావలి, మార్చి 3 ప్రభాతవార్త** కావలి పురపాలకసంఘ పరిధిలోని అన్ని రకాల వ్యాపార నిర్వాహకులకు సింగిల్‌యూస్ ప్లాస్టిక్ వస్తువులు వాడకూడదని కావలి మున్సిపల్ కమీషనర్ జి.శ్రావణ్‌కుమార్ ఆదేశాలమేరకు మున్సిపల్ సిబ్బందిషాపులకు నోటీసులు జారీ చేశారు. సింగిల్‌యూస్ ప్లాస్టిక్ వస్తువులు వాడితే చర్యలు చేపట్టడం జ రుగుతుందని హెచ్చరికలు చేశారు.

## అరుదైన వ్యాధితో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థికసహాయం

**కావలి, మార్చి3 ప్రభాతవార్త** కావలి విట్స్ కళా శాలలో బి.టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న వేముల లక్ష్మితిరుపతమ్మకు వ్యాధిచికిత్సకోసం 66 500ల రూపాయలు ఆర్థికసహాయాన్ని సోమ వారం కావలి ఆర్డీఓ వంశీకృష్ణ చేతులమీదుగా బాధి తురాలికి అందచేశారు. ఈ సందర్భంగా కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్,కలయిక విజ్ఞానకేంద్రం సల హాదారులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని చాకలికొండ శారద మాట్లాడారు. రక్తకణాలని ర్జీవ మ య్యే “సిస్టమిక్ లూపస్‌ఎరిథమేటిస్” అనే అరు దైన వ్యాధితో ఈ విద్యార్థిని గత 4యేళ్లుగా ఇబ్బందిపడుతుందన్నారు. కోటికి ఒకరికి సోకే ఈ అరుదైన వ్యాధి వేముల లక్ష్మితిరుపతమ్మకు వచ్చిందన్నారు. టిఫిన్ అంగడి నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న వేమల ధనమ్మ, మాల్యాద్రి దంపతుల 2వ కుమార్తె వేముల లక్ష్మితిరుపతమ్మ అన్నారు. ఈ విషయం తెలు సుకుని దాతలు, మానవతావాదులకు తెలియచేయడంతో ఫోన్‌పే ద్వారా 66500ల రూపాయలు ఆర్థికస హాయం వచ్చిందన్నారు. కావలి ఉమెన్‌ఫోర్స్, కలయిక విజ్ఞానకేంద్రం, జామతెఇస్లామిహింద్ ప్రతినిధులు చాకలికొండ శారద, జి.లావణ్య, జి.రాంప్రసాద్, పాతిమ, నూర్జహాన్ తదితరులు ఈ ఆర్థికసహాయాన్ని ఆర్డీఓకు అందచేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఆర్థికసహాయం అందేలా కృషిచేయాలని ఆమె ఆర్డీఓను కోరడం జరిగింది. ఆర్థికసహాయం అందించిన ప్రతి ఒక్కరికి ఆమె పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.



## సెంట్రల్‌జైల్ సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావును కలిసిన మాలకొండారెడ్డి

**కావలి, మార్చి3 ప్రభాతవార్త** నెల్లూరు సెంట్రల్‌జైల్ సూపరింటెండెంట్ ఎస్.వెంకటేశ్వరరా వును సెంట్రల్‌జైల్ సోషల్ ఇంక్విబేషన్ కమిటి మెంబర్లు ఎం.మాలకొండారెడ్డి సోమవారం మర్యా దపూర్వకంగా కలిసి సత్కరించారు. నెల్లూరు సెంట్రల్‌జైల్ సూపరిండెంట్‌గా పదవీబాధ్యతలు స్వీకరించిన వెంకటేశ్వరరావు జైలుశాఖలో వివిధ హో దాల్లో సమర్ధవంతమైన అధికారిగా పనిచేసి ఇక్కడ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరులోని ఆయనకార్యాలయంలో కలిసిఆయన సేవలను ప్రశంశించడం జరిగింది.



## ప్రతి గింజా కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది

**వెంకటాచలం,మార్చి 3,ప్రభాతవార్త:** రైతులు పండించిన ధాన్యాన్ని ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని తెలుగు రైతు విభాగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావూరు రాధకృష్ణ నాయుడు తెలిపారు. మండలం లోని కస్మూరు గ్రామంలో రైతులు ధాన్యాన్ని పరిశీలించారు.దళారులు, మిల్లర్ల మాటలు నమ్మి మోసపోవద్దని అన్నదాతలను కోరుతున్నాం..ఓపికగా వ్యవహరించి గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారురైతుకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది అధికారంలో ఉన్నప్పుడు వ్యవసాయ శాఖను మూతేసి ఇప్పుడు రాజకీయాలు చేయొద్దని వైసీపీ నేతలకు హితవు పలికారు.ప్రతిపక్ష పాత్ర పోషించి నాయకులు రైతులకు మంచి చేస్తే సంతోషిస్తాం లేనిపోని మాటలు చెప్పి గందరగోళం సృష్టించడం మంచిది కాది అన్నారు.ఇప్పటికే చవటపాళెం సొసైటీ పరిధిలో 19 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యంసేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.రైతులు ఎవ్వరు తొందర పడవద్దని ప్రతి గింజని ప్రభుత్వంకొనుగోలు చేసేందుకు సిద్దంగాఉందన్నారు .టిడిపినాయకులు లగుసానివెంకయ్య,బిజేపినాయకులు ప్రసాద్ నాయుడు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



